# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### జిల్లా మెజిస్ట్రేట్ స్వాతిరెడ్డి

**హుస్నాబాద్ రూరల్, మార్చి 6, ప్రభాతవార్త :**

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా మెజిస్ట్రేట్ స్వాతిరెడ్డి అన్నారు.గురువారం రోజున పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మాట్లాడుతూ అర్హత,నైపుణ్యం,సామర్థ్యాలతో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని గర్భంలో ఉన్న శిశువు మొదలుకుని జీవితంలో ప్రతీ అడుగులో మహిళలకు చట్టాలు ఉన్నాయన్నారు.మహిళలకు న్యాయ సేవలు 100శాతం ఉచితంగా లభిస్తాయని ఇందు కోసం 15100కు ఫోన్ చేసి సలహాలు తీసుకోవచ్చన్నారు.మహిళల వివాహం విషయంలో ఆచితూచి అడుగులు వేయాలని,చిన్న చిన్న సమస్యలకు విడాకుల దాకా వెల్లవద్దన్నారు.ఈ కార్యక్రమంలో సిడిపివో జయశ్రీతో పాటు తదితరులు ఉన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

# మార్కండేశ్వర ఆలయంలో నగేష్ శెట్కార్ పూజలు

**నారాయణఖేడ్, మార్చి 6, ప్రభాతవార్త:**

పట్టణ శివారులోని మంగల్‌పేట్‌లో భక్త మార్కండేశ్వర ఆలయ శిఖర, విగ్రహ ప్రతిష్ఠాపన పూజా కార్యక్రమాల్లో ఉమ్మడి మెదక్ జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు నగేష్ శెట్కార్, టిపిసిసి సభ్యులు కర్నె శ్రీనివాస్‌లు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న నగేష్‌శెట్కార్, కర్నె శ్రీనివాస్‌లకు ఆలయ కమిటి బాధ్యులు ఘనంగా సన్మానించగా ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు చేశారు. ఆలయ కమిటి బాధ్యులు నగేష్‌కుమార్ శెట్కార్‌కు మెమొంటోను అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వివేకానంద, మహేందర్, నారాయణఖేడ్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు, నాగల్‌గిద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్‌రావు పాటిల్, నాయకులు పండు, సంగన్న, కొండల్‌రెడ్డి, నర్సింలు, అనంత, కలయ్యస్వామి తదితరులు పాల్గొన్నారు.



మిన్పూర్ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

## విద్యుత్ సబ్ స్టేషన్‌ను పరిశీలించిన కలెక్టర్

**పాపన్నపేట, మార్చి 6, ప్రభాతవార్త:** మెదక్ జిల్లాలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసేందుకు విద్యుత్ శాఖ అధికారులు తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం మండల పరిధిలోని మిన్పూర్ 220/132 కెవి సబ్ స్టేషన్‌ను విద్యుత్ శాఖ ఎస్ఈ శంకర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ వేసవి కాలంలో డిమాండ్‌కు అనుగుణంగా ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. విద్యుత్ ఉత్పత్తి చేయడంతోపాటు సరఫరా వ్యవస్థను మెరుగుపర్చడంలో విద్యుత్ సంస్థలు ఎంతో ప్రగతిని సాధిస్తున్నాయని కొనియాడారు. మిన్పూర్ విద్యుత్ సబ్ స్టేషన్ ద్వార జిల్లాలో 33/11 కెవి, 18 సబ్ స్టేషన్‌లకు నిరంతరాయంగా సఋపా చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఓవర్‌లోడ్ లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు చేపట్టాలని సూచించారు. లో ఓల్టేజి సమస్య లేకుండా గ్రామాల్లో విద్యుత్ సరఫరా చేయాలని పేర్కొన్నారు. విద్యుత్ అంతరాయం ఏర్పడితే 1912 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని జిల్లా ప్రజలకు సూచించారు. కలెక్టర్ వెంట విద్యుత్ డీఈ బాషా, సబ్‌డివిజన్ ఏఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పిల్లలు, మహిళల రక్షణకు భరోసా కల్పించాలి

### సిపి డాక్టర్ అనురాధ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**



మాట్లాడుతున్న డాక్టర్ అనురాధ

పిల్లలకు, మహిళల రక్షణకు మేమున్నామని పూర్తి నమ్మకం భరోసా కల్పించాలని సీపీ డాక్టర్ అనురాధ సూచించారు. సీపీ కార్యాలయంలో గురువారం షీటీమ్, భరోసా, స్నేహిత సిబ్బందితో మహిళల, పిల్లల రక్షణకు తీసుకుంటున్న చర్యలపై సమీక్షించి మాట్లాడారు. గుడ్ టచ్, బాడ్ టచ్ పై పిల్లలకు పూర్తస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. హాట్‌స్పాట్స్ రోజు సందర్శించాలన్నారు. ఫిర్యాదు బాక్సులో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. హాట్స్పాట్స్‌పై నిఘా మరింత పెంచాలన్నారు. మహిళలు, పిల్లలను కావాలని ఎవరైనా వే ధింపులకు గురి చేస్తే మౌనం వీడి ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. మహళల రక్షణ చట్టాలు, మహిళల భద్రతపై అవగాహన కల్పించాలన్నారు. షీటీమ్ జిల్లా, సిబ్బంది నంబర్లు కాలేజీలు,స్కూళ్ల వద్ద పిల్లలకు కనబడేలా చిన్న చిన్న బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలోని దేవాలయాలు, కోమటిచెరువు, పాండవులచెరువు,అక్సిజన్ పార్క్,రాజీవ్ పార్క్,అర్బన్ పార్క్, బస్టాండ్లు, కాలేజీలు, సూళ్ల వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. కార్యక్రమంలో మహిళ పోలీసు స్టేషన్ సీఐ దుర్గ, ఎస్‌బి సిఐ కిరణ్, షీటీమ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రంగనాయక సాగర్ నుంచి నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలి

### నీళ్ల మంత్రిని కలిసిన భువనగిరి ఎంపి, రైతులు



మంత్రి ఉత్తమ్‌కుమార్‌ను కలిసిన ఎంపి కిరణ్‌కుమార్, తదితరులు

**చేర్యాల/ధూళిమిట్ట మార్చి 6,ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లాలోని రంగనాయక సాగర్ డి-10 కెనాల్ నుండి చేర్యాల, మద్దూరు, ధూళిమిట్ట గ్రామాలైన కమలాయపల్లి, అర్జునపట్ల, ఆకునూరు, జాలపల్లి, లింగాపూర్, ధూళిమిట్ట గ్రామాలకు సాగునీరు అందించాలని గురువారం భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డితోపాటు కాంగ్రెస్ నాయకులు, రైతులు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌ను హైదరాబాద్‌లో కలిసి విజ్ఞప్తి చేశారు. గండిరామవరం రిజర్వాయర్ నుండి బయ్యన్న చెరువు నింపి కొండాపూర్ గ్రామానికి సాగునీరు అందించాలని కోరారు.అలాగే తపాస్‌పల్లి రిజర్వాయర్ ద్వారా చేర్యాల ప్రాంత చెరువుల,కుంటలను నింపి పంట పొలాలకు నీరందించి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి స్పందించి నీటిని విడుదల చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారిచేసినట్లు వారు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో మద్దూరు మాజీ జెడ్పీటీసి గిరికొండల్‌రెడ్డి, కొమ్ము నర్సింగరావు, జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చెట్కూరి కమలాకర్ యాదవ్, చేర్యాల మాజీ కౌన్సిలర్ చెవిటి లింగం నాయకులు కుమార్, తాళ్ళపల్లి నర్సిహులు, జగ్గారెడ్డి, నగరాజం, ఎండి చోటేమియా, బాబు,యాదగిరి, నర్సింహులు, కనకయ్య, ఐలయ్య, స్వామి పాల్గొన్నారు.

## చోరీ కేసులో వ్యక్తికి ఏడాది జైలు

**వర్గల్, మార్చి 6 (ప్రభాతవార్త):** చోరీకి పాల్పడిన ఓ వ్యక్తికి సంవత్సరం జైలుశిక్షతోపాటు వెయ్యి రూపాయల జరిమానా విధించినట్లు గౌరారం ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వర్గల్ మండలం అనంతగిరిపల్లి గ్రామంలో గత అక్టోబర్ నెలలో దొంగతనానికి పాల్పడిన చాంద్‌ఖాన్‌మక్త గ్రామానికి చెందిన పోయినమైన సుధాకర్‌ను అదే నెలలో అరెస్ట్‌చేసి రిమాండ్‌కు పంపించినట్లు తెలిపారు. కేసులో పరిశోధన పూర్తిచేసి కోర్టులో చార్జ్‌షీట్ వేయగా విచారణ కొనసాగింది. నిందితుడిపై కేసు రుజువు కావడంతో గజ్వేల్ అదనపు ప్రథమశ్రేణి న్యాయమూర్తి బి.ప్రియాంక నిందితుడికి సంవత్సరం జైలుశిక్షతో పాటు రూ.వెయ్యి జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ కేసులో నిందితుడికి శిక్షపడేలా చేసిన పిపి విజయసుధ, ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి, కోర్డు కానిస్టేబుల్ లక్ష్మీనారాయణలను పై అధికారులు అభినందించినట్లు తెలిపారు.

# సోలార్ కంపెనీలపై చర్యలకు ఉపక్రమించేనా....?

*** దళారుల పెత్తనాలు... మత్తువదలని అధికారులు * సోలార్ మాయాజాలంలో.. రెవెన్యూ రికార్డుల తారుమారు * నోటీసులకు స్పందించని కంపెనీలు**

**సంగారెడ్డి బ్యూరో/ టేక్మాల్,మార్చి 6 ప్రభాతవార్త:**
ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించిన, ఖజనాకు గండి కొడితే ఎంతటివారినైనా ఉపేక్షించమనే అధికా రుల మాటలు నీటిమీదా రాతలా మారాయి. గజం ప్రభుత్వం భూమి ఆక్రమించినా, పూరి గుడిసెకు పన్ను చెల్లించకపోయినా కొరడా ఝుళిపించే అధి కారులు ఎలాంటి పన్నులు కట్టకుండా కోట్లు పడగ వేస్తున్న సోలార్ కంపెనీలపై ఎందుకు ఇంత ఉదా సీనంగా ఉన్నారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పన్నులు చెల్లించని సోలార్ కంపెనీలకు నామా మాత్రంగా నోటీసులు జారిచేసి చేతులు దులుపుకుంటున్న తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. టేక్మాల్ మండలంలో సోలార్ కంపెనీలు అక్రమంగా నెలకొల్పడంతో పాటు ప్రభుత్వానికి కట్టాల్సిన పన్ను బకాయిలను ఎగవేస్తున్న వాటిపై ఎలాంటి విచారణ లేకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న అధికారులతీరు గమనించాల్సిందే. ఇందుకు సోలార్ కంపెనీలకు అధికారులకు మధ్య కొంతమంది దళారీ వ్యవస్థ కొనసాగుతుందన్న ఆరో పణలు వస్తున్నాయి. వారిచ్చే మామూళ్లకు తలొగ్గి ప్రభుత్వానికి రావలసిన పన్నులు సైతం ఎగవేస్తున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారంటే వీరు తీరు దీనికి ఉదాహరణ కాకపోదు అంటూ గుసగుసమంటున్నారు. సహజ విద్యుత్తును అందించాలని లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీతో ప్రవేశపెట్టిన సోలార్ విద్యుత్ ప్రాజెక్టులో భాగంగా మంజూరైన వాటిలో అవినీతి అక్రమాలు అధికారుల ఉదాసీనత స్పష్టంగా కనిపిస్తుంది. ఇందులో ముఖ్యంగా చెరువులు ఉండే ఫుల్ ట్యాంక్ లెవెల్ ఎఫ్‌టిఎల్ ప్రభుత్వ భూములు సాగుకు పనికి వచ్చే భూములను సైతం సోలార్ కంపెనీలకు కట్టబెట్టారు. అప్పట్లో రెవెన్యూశాఖ సంపూర్ణ సహకారాలు అందిస్తూ మండలంలో రికార్డులను తారుమారు చేసి గంధరగోళంలో ఉన్న విషయం తెల్సిందే. మెదక్ జిల్లాలోని టేక్మాల్ మండలంలో పలు సోలార్ కంపెనీలు ఉత్తమ ప్రాజెక్టు పనులను కొనసాగించి సోలార్ నిర్మాణాన్ని పూర్తిచేశారు. టేక్మాల్ మండలంలో కోరంపల్లి, ఎల్లంపలి, హసన్ మహ్మద్‌పల్లి, పల్వంచ, సాలోజిపల్లి, కాద్లూర్, టేక్మాల్ గ్రామాల్లో ఉన్న భూమిని రైతుల వద్ద కొనుగోలు చేసి సోలార్ యాజమాన్యానికి అప్పగిచ్చింది. అడ్డొచ్చిన ప్రభుత్వ భూములైన కుంటలను చెరువులను శిఖం భూములను సైతం కబ్జాలో ఉంది.సోలార్ యాజమాన్యం దళారులతో కలిసి ప్రభుత్వ భూములను కబ్జా చేసుకుంటూ సోలార్ నిర్మాణాన్ని కొనసాగించింది. ఇ దుకు సంబంధించిన అధికారులు, మధ్యవర్తులు సొంత భూములను అప్పగించినట్లు ప్రభుత్వ భూములను సోలార్ యజమానులకు అప్పగించి తమకేం సంబంధం లేదని చేతులు దులుపుకు న్నారు. రికార్డుల వ్యవహారంలో దళారులు మధ్య వర్తిత్వం జరుగుతుందనే ఆరోపణలు వస్తున్నాయి. హసన్‌మహ్మద్‌పల్లి పరిధిలోని ఎర్రకుంట విషయంలో రైతులు సోలర్ పలకలు ధ్వంసం చేసిన విషయం తెల్సిందే. జింకొనిబాయి తండ పరిధిలోని కాపువానికుంటను సోలార్ కంపెనీ కంచెవేసి నిండిన నీటిని వర్షం పడ్డటప్పుడు ఆ వర్షం నీటిని తోడేస్తున్న విషయాన్ని వార్త కథనంతో అధికారుల ముందు పెట్టిన విషయం తెల్సిందే.



సోలార్ కంపెనీలో పంచాయతీ కార్యదర్శులు విచారణ చేస్తున్న దృశ్యం (ఫైల్‌ఫోటో)

ఇప్పటివరకు ఉన్న కుంటలు ఎన్ని.. ? ప్రభుత్వ భూములు ఎన్ని..? సోలార్ కంపెనీలు కొను గోలు చేసిన భూములు ఎన్ని వాటి తాలూకు రికార్డులు ఎవరిని అడిగినా తమకేం తెలియదంటూ చేతులెత్తేస్తు న్నారు. ఏదిఏమైనా జిల్లా అధికారులు సైతం సమగ్ర విచారణ చేసి సోలార్ నిర్మాణంలో ప్రైవేట్ భూములెన్ని, ప్రభుత్వ భూములెన్ని, కుంటలెన్ని, కబ్జాలెన్ని అని లెక్క తెలాల్సి ఉంది. సోలార్ అక్రమాల వరుస కథనాలు ప్రచురించిన విషయం తెల్సిందే జిల్లా పంచాయతీ అధి కారి ఆదేశాలతో మండల పరిధిలోని పంచాయితీ కార్యదర్శులు హుటాహుటిన వెళ్లిన సోలార్ కంపెనీలకు నోటీసులను అందజేసి వివరాలను సేకరించేందుకు గాను పంచాయితీ కార్యదర్శుల బృంధం రాత్రి వరకు లెక్కలు వేసుకున్నారు. కాని ఇప్పటివరకు పన్నులు వసూలు చేసిన దాఖలాలు లేవు.

**తహసీల్దార్ వివరణ...**

టేక్మాల్ తహసీల్దార్ తులసిరాంను వివరణ కొరగా సోలార్ కంపెనీలకు సంబంధించి కొన్ని రికార్డులు మాత్రమే ఉన్నాయని మిగతా వివరాల కోసం ఆ సోలార్ కంపెనీలకు నోటీసులు రెండుసార్లు అందజేశామన్నారు. స్పందించకుండా ఇటీవల కార్యాలయానికి వారి సిబ్బంది వచ్చి 15 రోజుల టైంకావాలని కాలయాపాన చేస్తున్నారన్నారు. రికార్డులను అందించకుంటే ప్రభుత్వ నిబంధనాల మేరకు 50 శాతం జరిమాన వేయడం జరుగుతుందని చెప్పారు.



మార్కండేశ్వర విగ్రహ ప్రతిష్టాపన జరుగుతున్న దృశ్యం

## నేత్రపర్వంగా మార్కండేశ్వర విగ్రహ ప్రతిష్ఠాపన

**నారాయణఖేడ్, మార్చి 6, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ పట్టణ శివారులోని వెంకటాపూర్ చౌరస్తాలో నూతనంగా నిర్మించిన శ్రీ భక్తమార్కండేశ్వర ఆలయంలో విగ్రహ, శిఖర ప్రతిష్ఠాపన పూజా కార్యక్రమాలు నేత్ర పర్వంగా కొనసాగుతున్నాయి. విగ్రహ ప్రతిష్ఠాపన పూజా కార్యక్రమాలకు రంగంపేట పీఠాధిపతి మాదవానంద సరస్వతి మహారాజ్ బ్రహ్మశ్రీ గురురాజు శర్మలు హాజరై ప్రతిష్ఠాపన చేవారు. కార్యక్రమంలో కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్, బిచ్కుంద పీఠాధిపతి సోమాయప్ప, అంతర్గాం పీఠాధిపతి కరణ్‌భారతి మహారాజ్, పండరీపూర్ పీఠాధిపతి అంబాదాస్ మహారాజ్, పంచగామ పీఠాధిపతి, సకల మత స్తాపకులు కాశీనాజాబాబ, దుద్యాల పీఠాధిపతి అంబికా శివయోగి, జుక్కల్ పీఠాధిపతి గోపాల్ మహారాజ్, దత్తు మహారాజ్, పండరి మహారాజ్,లు పాల్గొని విగ్రహ ప్రతిష్టాపన చేశారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సీత వైద్యం కిశోర్, అఖిల భారతి తెలంగాణ యువజన సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ సాంగ్ల, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గుండు సత్యనారాయణ, నియోజకవర్గంలోని ఆయా మండలాల పద్మశాలి కుల బాంధవులు, పాల్గొనగా కార్యక్రమాలు వాఖ్యాతలుగా మెట్టు రాఘవులు, గోస్కె శ్రీనివాస్‌లు వ్యవహరించారు.

**ఉత్సవంలో పాల్గొన్న ప్రముఖులు...**

శ్రీ భక్తమార్కండేశ్వ ఆలయలో విగ్రహ ప్రతిష్ఠాపన పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి దంపతులు, మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి, జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు నగేష్‌కుమార్ శెట్కార్, జీఎఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుజ్జపు మచ్చేందర్, టిపిసిసి సభ్యులు శ్రీనివాస్, నాయకుల సాగర్‌శెట్కార్, పద్మశాలి సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్‌లో పలువురికి జరిమానా

**చేర్యాల, మార్చి 6, ప్రభాతవార్త :** ఇటీవల డ్రంకన్ డ్రైవ్‌లో నమోదైన కేసులను చేర్యాల కోర్ట్ ఇంచార్జ్ ఎ.కృష్ణతేజ్ పరిశీలించి గురువారం పలువురికి జరిమాన విధించారు. మద్యం తాగి టూ వీలర్లు నడిపిన 15 మంది వ్యక్తులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు, మరొకరికి రూ.1500/-,మరో నలుగురికి రూ.2 వేలు, ఫోర్ విలర్ నడిపిన వ్యక్తికి రూ.10 వేలు జరిమాన విధించారు. తాగి వాహనాలు నడిపితే కఠిన శిక్షలు ఉంటాయని తెలిపారు. అదే విధంగా చిన్న చిన్న విషయాలకు తగాదాలు పడి అనవసరంగా పంతాలకు పోవద్దన్నారు. ఏదైన కేసులుంటే ఇరువర్గాలు రాజీ కుదిర్చుకుని ఈనెల 8న జరిగే లోక్ అదాలతలో పరిష్కరించుకోవలన్నారు.



మంతూర్‌లో శ్రీ మల్లికార్జునస్వామి విగ్రహాలను ప్రతిష్టించిన దృశ్యం

## మంతూర్‌లో మల్లికార్జునస్వామి విగ్రహాల ప్రతిష్ఠాపన

**పుల్‌కల్, మార్చి 6, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మంతూర్ గ్రామంలో శ్రీ మల్లికార్జునస్వామి ఆలయంల విగ్రహ ప్రతిష్టాపన పూజలు శోభాయమానంగా నిర్వహించారు ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపనను పురష్కరించుకుని ఆవాహిత దేవతపూజ, ప్రతిష్ఠంగ మోమాలు వేద బ్రహ్మణులు వేద మంత్రలు వల్లిస్తుండగా శ్రీ మల్లికార్జునస్వామి విగ్రహం, ధ్వజ స్థంభ ప్రతిష్టాపన కార్యక్రమాలు నేత్రపర్వంగా కొనసాగాయి. ఈ నెల 4వ తేదీన ప్రారంభమైన పూజలు ఈ నెల 11వ తేదీవరకు కొనసాగుతాయని ఆలయ కమిటీ బాధ్యులు పేర్కొన్నారు. ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 7వ తేదీన గంగకు పోవుట, 8న బోనాల ఊరేగింపు, 9న భ్రమరాంబ, మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం, 10న నాగవెల్లి వేషాలు,ఉన్నగోలు, నల్లలు చేయుట, 11న కడుపలు కడుగుట కార్యక్రమాలు నిర్వహించనున్నామని మండల కుర్మ సంఘం నాయకులు పడమటి రమేష్ పేర్కొన్నారు. ఆలయంలో పడమటి రమేష్ ఆలయ అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

### ఆర్‌విఎం ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స

## ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ కణతి తొలగింపు

**ములుగు, మార్చి 6 ప్రభాతవార్త :** మండల పరిధిలోని లక్ష్మక్కపల్లి ఆర్‌విఎం ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స నిర్వహించి ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ కణతిని తొలగించారు. ఈ సందర్భంగా గురువారం ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ హన్మకొండ జిల్లా నడికుడ మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన ఎరుకల సాంబయ్య(65) కడుపు నొప్పితో బాధపడుతూ నగరంలోని ప్రముఖ ఆసుపత్రులలో చికిత్స చేయించుకునే ప్రయత్నం చేసి చివరకు ఆర్‌విఎం ఆసుపత్రికి రావడం జరిగిందని తెలిపారు. ఆసుపత్రి వైద్యులు ప్యాంక్రియాటిక్ క్యాన్సర్‌తో కూడిన ఒక భారీ కణతిని గుర్తించినట్లు తెలిపారు. దీంతో ఆసుపత్రి జనరల్ సర్జన్ టి.శ్రీనివాస్, సర్జికల్ ఆంకాలజిస్ట్ ఎంఎస్ఎస్ కీర్తి, సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ సుబ్రహ్మణ్యేశ్వరబాబు, అనస్తీషియా వైద్యులు వంశీకిరణ్‌లు కలిసి 10 గంటల పాటు శస్త్ర చికిత్స నిర్వహించి సాంబయ్య కడుపులోని క్యాన్సర్ కణతిని విజయవంతంగా తొలగించినట్లు పేర్కొన్నారు. తమ ఆసుపత్రిలో ఇప్పటికే అనేక రకాల శస్త్ర చికిత్సలు నిర్వహించామని, ఈ క్రమంలోనే గత ఎనిమిది నెలల క్రితం క్యాన్సర్ చికిత్సలు, రేడియేషన్ థెరపీ, కీమోథెరపీ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్‌విఎం ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ గోపికృష్ణ, సీఈవో శ్రీనివాస్‌తో పాటు వైద్యులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవతామూర్తుల విగ్రహాల ప్రతిష్ఠాపన

**గజ్వేల్, మార్చి 6 (ప్రభాతవార్త):**

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 4వ వార్డులో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నాలుగు రోజులనుంచి వైభవంగా దేవతామూర్తుల విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా గురువారం ఉదయం 6.30 గంటలనుండి ప్రాతఃకాల పూజ, శాంతి, పౌష్టిక, వ్యాహృతి హోమాలు, గర్త సంస్కారం, యంత్ర, దేవతా మూర్తుల స్తిరీకరణ, 9.48 గంటలకు రోహిణి నక్షత్రయుక్త మేష లగ్న పుష్కరాంశ సుముహూర్తాన ప్రాణ ప్రతిష్ఠ, బింబకళ, జీవ కళాన్యాసములు, ప్రతిష్ఠాంగ లఘు పూజ, మహాన్నబలి నివేదన, నేత్రోన్మీలనము, షోడపోచారపూజ, అలంకరణ, మహా నైవేద్యం, నీరాజనము, మంత్ర పుష్పము, అపరాధ క్షమా ప్రార్థన, బలి, పూర్ణాహుతి అవబృతం, మహదాశీర్వచనం, ఋత్విక్సన్మానం, యాగ సమాప్తి, సార్వజనీన దర్శనం తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. నాలుగు రోజుల నుండి మహంకాళమ్మ, పెద్దమ్మ, నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు కన్నుల పండుగగా జరుగుతున్నాయి. గురువారం అమ్మవార్ల విగ్రహాలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా వారికి మధ్యాహ్నాం సహపంక్తి భోజనం ఏర్పాటు చేశారు. మధ్యాహ్నాం మరియు రాత్రి ఆలయం వద్దే సహపంక్తి భోజన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో



విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న తూంకుంట నర్సారెడ్డి

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, నాయకులు ఊడెం సారిక శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రొట్టెల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కదుల్ల ఎల్లేశం, కోశాధికారి శ్రీరాం కృష్ణ, ఉపాధ్యక్షుడు కదుల్ల దేవేందర్, సంయుక్త కార్యదర్శి ఎల్ల శ్రీనివాస్, ఎల్ల మల్లేశం, కమిటీ సభ్యులు ఎల్ల వెంకటేశం, పూదరి రాజలింగం, శ్రీరాం ముత్యాలు, బోయిని కుమార్, కాటు కళ్యాణ్, పెద్దరాజు, చిన్నరాజులు కలిసి తూంకుంట నర్సారెడ్డికి మెమొంటో, శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, కొనమైన కన్నాయాదవ్, కొల్లూరి సత్యం, జంగం రమేష్ గౌడ్, అమరాది ప్రభాకర్, రాజలింగం, గుండు లక్ష్మణ్, పెర్క నాగరాజు, పొద్దుటూరి వేణు, కుర్రె సాయిరెడ్డి, కదుల్ల రామరాజు, పూదరి నర్సింలు, ఎల్ల వెంకటేశం, రాయపోల్ రమేష్, పురానం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**చిన్నకోడూరు, మార్చి 6,ప్రభాతవార్త :** మండలపరిధిలోని మల్లారం ఎక్స్ రోడ్ సమీపంలో అశోక్ లీలాండ్ వాహనంలో సిద్దిపేట పట్టణానికి చెందిన వానరాశి రాజు(23) ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. బియ్యాన్ని చిన్నకోడూరు పోలీసులకు అప్పగించడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అలాగే మండల పరిధిలోని సికింద్లాపూర్ గ్రామంలో అనరాశి సంపత్ ఎలాంటి అనుమతులు లేకుండా ముక్కర నర్సయ్య ఇంటిలో రేషన్ బియ్యం నిల్వ చేయడంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకొని చిన్నకోడూరు పోలీసులకు అప్పగించారు.

## ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లు సీజ్



రెవెన్యూ అధికారులు సీజ్ చేసిన ఇసుక ట్రాక్టర్లు

**ధూళిమిట్ట, మార్చి 6, ప్రభాతవార్త :** ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను తహాశీల్దారు సింహాచలం మధుసూదన్ పట్టుకున్నారు. గురువారం మండలంలోని జాలపల్లి గ్రామ శివారు,నంగునూరు మండలం ఖాతా గ్రామ శివారు వాగునుండి అదే గ్రామానికి చెందిన సోలిపాక స్వామి,వల్లెపు అనిల్‌లు ఇద్దరు అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్నారని సమాచారం అందడంతో వాటిని పట్టుకుని ఒకరికి రూ.5వేలు,మరోకరికి రూ.10వేలు జరిమాన విదించారు.ఈ సందర్భంగా తహాశీల్దారు మాట్లాడుతూ ఎవరైన అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు.

## అక్రమంగా డంప్ చేసిన ఇసుక స్వాధీనం

### కేసు నమోదు

**హుస్నాబాద్ రూరల్, మార్చి 6, ప్రభాతవార్త :** అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంప్‌ను సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం రాత్రి స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు.వివరాల్లోకి వెళ్తే హుస్నాబాద్ పట్టణ శివారులో చొప్పరి మల్లేష్ వ్యవసాయ పొలం వద్ద మరుపాక సమ్మయ్య ఎలాంటి ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా అక్రమంగా ఇసుక డంప్ చేశారనే విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ అధికారులు హుస్నాబాద్ పోలీసులతో కలిసి వెళ్లి స్వాదీనం చేసుకుని సీజ్ చేశారు. ఈ సందర్భంగా నిందితునిపై కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎవరైనా ఇసుక, మట్టి, పిడిఎస్‌రైస్‌లాంటివి సరఫరా చేసినా,పేకాట,జూదం,గంజాయి ఇతర మత్తుపదార్థాలు విక్రయించినా టాస్క్‌ఫోర్స్ అధికారులకు 8712667445, 8712667447, 8712667446 నంబర్లకు సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చినవారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.



ఇసుక డంప్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు



గజ్వేల్‌లో మిఠాయిలు తినిపించుకుంటున్న బిజెపి నాయకులు

## బిజెపికి విజయాన్ని కట్టబెట్టిన మేధావులు, పట్టభద్రులు

### -పట్టణ అధ్యక్షుడు మనోహర్‌యాదవ్

**గజ్వేల్, మార్చి 6 (ప్రభాతవార్త):** తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో బిజెపి రెండింటిని కైవసం చేసుకున్న సందర్భంగా గురువారం గజ్వేల్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద బిజెపి పట్టణ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్‌యాదవ్, మండల అధ్యక్షుడు పంజాల అశోక్‌గౌడ్ ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మనోహర్‌యాదవ్ మాట్లాడుతూ మేధావులు, పట్టభద్రులు బిజెపి వైపే ఉన్నారని, ఎమ్మెల్సీలను గెలిపించినందుకు మేధావులు, పట్టభద్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కుడిక్యాల రాములు, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ సాయిబాబా, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నత్తి శివకుమార్, వెంకటేష్‌గౌడ్, నాయిని సందీప్‌కుమార్, నర్సింహా, మైస విజయ్, దువ్వల రాజు, నరేందర్‌చారి, వడ్డేపల్లి ప్రసాద్, తలారి రాజు, దుబ్బకుంట భక్తమాల, వ్యాసభట్టు వేణుగోపాల్, సంగెపు అనిల్, లక్ష్మణ్, సురేష్, ఎల్ల మధు, దుద్దెడ గణేష్, రాజేశ్వర్‌చారి పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో బిజెపి విజయోత్సవ సంబరాలు



విజయోత్సవ సంబరాలు జరుపుకుంటున్న బిజెపి నాయకులు

**నర్సాపూర్, మార్చి 6, ప్రభాతవార్త :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య ఘనవిజయం సాధించగా, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమలై అంజిరెడ్డి ఘనవిజయం సాధించారు. ఈ మేరకు ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్, మెదక్, నిజామాబాద్ పట్టబద్రుల ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు ఘనవిజయం సాధించడంపట్ల గురువారం బిజెపి నాయకులు బస్టాండ్ ఎదుట విజయోత్సవ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. సంబరాల్లో టపాకాయలు, బాణాసంచాలు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. అంతకుముందు ర్యాలీ నిర్వహించారు. ఈ విజయోత్సవ సంబరాల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్, బిజెపి ఓబీసీ రాష్ట్ర నాయకులు పెద్ద రమేష్‌గౌడ్, బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాప గారి రమేష్‌గౌడ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఆకర్షితులై బిజెపి ఎమ్మెల్సీ ఉపాధ్యాయ పట్టభద్రుల అభ్యర్థులు ఘన విజయం సాధించారన్నారు. కార్యక్రమంలో నాయకులు బోర్‌వెల్ రామ్‌రెడ్డి, బాదె బాలరాజ్, గుండం శంకర్, నారాయణ రెడ్డి, సంఘసాని రాజు, వాల్దాస్ అరవింద్‌గౌడ్, దశరథ్, సంతోష్, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**రామాయంపేటలో...**



సంబరాలు చేసుకుంటున్న బిజెపి నాయకులు, కార్యకర్తలు

**రామాయంపేట, మార్చి 6, ప్రభాతవార్త :** ఫిబ్రవరి 27న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించడంపట్ల రామాయంపేటలో గురువారం బిజెపి నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య గెలిచిన సందర్భంగా పట్టణంలోని వివేకానంద విగ్రహం దగ్గర బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు శీలం అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ ఈ విజయం విద్యావేత్తలు, గ్రామీణ ప్రాంత యువత విజయంగా అభివర్ణించారు. 10 సంవత్సరాల మోడీ పాలనలో రాష్ట్ర ప్రజలు, దేశ ప్రజలు ఈ తీర్పును ఒక రెఫరెండలా నిలపాలని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రజలు బిజెపి పార్టీకి దగ్గరై కాంగ్రెస్ పాలనకు విముక్తి కల్పించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ అన్ని విధాల రైతులను మరియు విద్యార్థులను, యువతను మోసం చేసి అధికారంలోకి వచ్చి ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటుందని ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపిటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్, అసెంబ్లీ ఎన్నికల్లో కచ్చితంగా బిజెపి గెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాగి రాములు, జిల్లా ఉపాధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఆకుల రమేష్, ప్రవీణ్ కుమార్, ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల శేఖర్, బిజెపి సీనియర్ నాయకులు వెలుముల సిద్ద రాములు, బక్క యాదగిరి, మర్కు వెంకటేశం, నాగరాజు, ఏసి రెడ్డి, రవికాంత్, సంగయ్య, నవీన్‌గౌడ్, శేఖర్, వెలుముల రమేష్, శంకర్‌గౌడ్, బాసం అనిల్, నితిన్, భరత్, ప్రశాంత్‌గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

## ఎస్సై లింగం ఆధ్వర్యంలో బల్లట్‌ల ఏర్పాటు

**నర్సాపూర్, మార్చి 6, ప్రభాతవార్త :** నర్సాపూర్ నుండి వెళ్లే జాతీయ రహదారిలో ప్రతినిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ రోడ్డు ప్రమాదాల నివారణకు మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి ప్రోత్సహంతో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై బి. లింగం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ పరిధిలోగల జాతీయ రహదారి 756 డి రోడ్డుపైన ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నర్సాపూర్ పరిధి అయినా అటవీ ప్రాంతంలోని కొండాపూర్ గ్రామ శివారు నుండి రెడ్డిపల్లి వరకు సుమారు 15 కిలోమీటర్ల ఈ జాతీయ రోడ్డు లోని మధ్య భాగంలో, మూల మలుపుల వద్ద వాహనాల వేగాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఈ మధ్య రోడ్డులో, మూల మలుపుల వద్ద ఆరెంజ్ రంగు గల బల్లట్‌లను ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ బల్లట్‌ల ఏర్పాటుతో వాహనాల వేగం తగ్గి రోడ్డు ప్రమాదాల నివారించగలుగుతామని ఎస్సై లింగం తెలిపారు. ఈ మేరకు వాహనదారులు సైతం వేగాన్ని తగ్గించి నెమ్మదిగా వెళ్లి గమ్యం చేరుకోవాలని ఆయన సూచించారు.



రోడ్డు మధ్యలో బల్లట్‌లను ఏర్పాటు చేస్తున్న ఎస్సై లింగం

# ఆటానమస్ పేరుతో ఇంజనీరింగ్ కళాశాలల ఫీజుల దోపిడి

### ఫీజులు ఖరారు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్



మట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బాయికాడి శంకర్,

**ఇబ్రహీంపట్నం, మార్చి 6, ప్రభాతవార్త:** ఇంజనీరింగ్ కళాశాలలు అటానమస్ పేరుతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించకుండ వివిధ రకాల ఫిజులపేరుతో నిలువు దోపిడి చేస్తున్నాయని.. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఇంనిరింగ్ కళాశాలల దోపిడిని అరికట్టాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లాకార్యదర్శి బాయికాడి శంకర్ డిమాండ్ చేశారు. గురువారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని పాషనరహరి స్మారక కేంద్రంలో ఎస్ఎఫ్ఐ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బాయికాడి శంకర్ మాట్లాడుతూ.. ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యాలు ఇప్పటికే డోనేషన్లు, వివిద రకాల ఫీజుల పేరుతో విద్యార్థుల ముక్కుపిండి లక్షల రూపాయలు ఫిజులను వసులు చేస్తున్నాయి. లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నప్పటికి ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించకుండా వారికి సరైన ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా తమకుమళ్ళీఫీజులుపెంచమని కోరడం సరైంది కాదన్నారు. ఇష్టానుసారంగా ఫీజులు పెంచుకుంటూ బి కేటగిరి సీట్లను డోనేషన్ల పేరుతో కోట్లాది ఫీజులుదోపిడీచేస్తూఇంజనీరింగ్ విద్యను వ్యాపార కేంద్రాలుగా మలుచుకుంటున్న ఇంజనీరింగ్ విద్యా సంస్థలు యాజమాన్యాలు ఏఐసిటిఈ, జెఎన్టియునిబంధనలు పాటించకుండా తమ ఇష్టానసారంగా నడుపుకుంటున్న ఇంజనీరింగ్ కళాశాలలపై ప్రభుత్వం పర్యవేక్షణ చేయకుండా ఏలాంటి చర్యలు తీసుకోకపవటం ద్వారానే యాజమాన్యాలు తమకు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. అటానమస్ పేరుతో నాణ్యమైన విద్యను అందించకుండా నామమాత్రపు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ విద్యార్థులను మోసం చేస్తున్నటువంటి అటానమస్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వఇంజినీరింగ్‌కళాశాలలోసీట్లుపెంచుకోవడానికి అవకాశం లేనప్పుడు... ప్రైవేట్ ఇంజనీరింగ్, అటానమస్ కలశాలలో వందలాది సీట్లుపెంచుకోవటానికి అవకాశం ఏ విధంగా కల్పిస్తున్నారు అని ప్రశ్నించారు. ప్రభుత్వంఆడిట్‌రిపోర్టుక్షుణ్ణంగా పరిశీలించాకే ఫీజులు నిర్ణయించాలని.. తప్పుడు రిపోర్టు చేసే కళాశాల గుర్తింపు రద్దు చేయాలని ప్రభుతాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, జిల్లా కమిటీ సభ్యులు వంశీ, వేణు, నాయకులు అజయ్, తదితరులున్నారు.

## బ్రహ్మోత్సవాలకు రావాలని ఎమ్మెల్యే లకు కు వినతి

**తలకొండపల్లి మార్చ్ 6 ప్రభాతవార్త:**

తలకొండపల్లిమండలంలోనిదేవుని పుడకల్ గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని కోరుతూ గురువారం నాడు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ కు గ్రామస్తులు ఆహ్వానం అందజేశారు. ఈనెల 13 నుంచి 20 వరకు దేవుని పడకలు గ్రామంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలునిర్వహిస్తున్నామని, నెల17న తిరుకల్యాణోత్సవం నిర్వహిస్తున్నందున హాజరుకావాలని మాజీ జాతీయ బిసి కమిషన్ సభ్యులు టి ఆచారి శతాబ్ది టౌన్షిప్ అధినేత కాసు శ్రీనివాస్ రెడ్డి తోపాటు, పలువురికి ఆహ్వానం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, శ్రీశైలం శంకర్, బిక్షపతి రాజు మల్లేష్ కుమార్ తదితరులున్నారు



ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న నాయకులు

# రైతు చైతన్యంతోనే మన దేశాభివృద్ధి

### రైతు రాజుగాఉండేలా ప్రభుత్వాలు సహకరించాలి
### అఖిల భారతీయ కిసాన్ సంఘ్ (బికెఎస్)
### జాతీయ అధ్యక్షులు కొండెల సాయిరెడ్డి
### అన్ని పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలి

**శామీర్‌పేట, మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 6, ప్రభాతవార్త:** రైతు చైతన్యంతోనే దేశాభివృద్ధి జరుగుతుందని, రైతు రాజుగా ఉండేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని, రైతు పండించిన అన్ని పంటలకు కనీస మద్దతు ధర అందించాల్సిన అవసరం ఉందని అఖిల భారతీయ కిసాన్ సంఘ్ (బికెఎస్) జాతీయ అధ్యక్షులు కొండెల సాయిరెడ్డి స్పష్టం చేశారు. గురువారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ చౌరస్తా వద్ద గల రైతు వేధికలో బికెఎస్ రైతుల సమావేశం జిల్లా బికెఎస్ అధ్యక్షులుకె.రాజేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. అయితే ఇటీవలనే బికెఎస్ జాతీయ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కొండెల సాయిరెడ్డి (తెలంగాణకు చెందిన) తొలిసారి మేడ్చల్ జిల్లా పర్యటనక విచ్చేసిన సందర్భంగ రాష్ట్ర, మేడ్చల్ జిల్లా, మండలాల బికెఎస్ నాయకులు కొండెల సాయిరెడ్డిని మర్యాదపూర్వకంగ ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగ జరిగిన బికెఎస్ రైతుల సమావేశంలో జాతీయ అధ్యక్షులు కొండెల సాయిరెడ్డి మాట్లాడుతూ రైతాంగానికి అన్ని విధాలుగ ప్రభుత్వాలు సహకరించాలని, రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, ఆహారాన్ని అందించ గలుగు తార న్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలుగ సహకరించాలని ఆయన కోరారు. దేశ వ్యాప్తంగ అన్ని రాష్ట్రాలలో బికెఎస్ భారతీయ కిసాన్ సంఘ్ పనిచేస్తుందని, రైతుల సమస్యలు పరిష్కరించ టానికి అండగ ఉంటుందన్నారు. ప్రపంచంలోనే ఎక్కువ సభ్యత్వం కల్గిన రైతు సంఘం భారతీయ కిసాన్ సంఘ్ అని ఆయన అన్నారు. దేశంలో దేశభక్తి కలిగిన డినోటి కార్యకర్తలకు రాష్ట్ర, జిల్లా, గ్రామ స్థాయిలో శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేసుకుని ప్రణాళికలు సిద్ధం చేసుకుని పనిచేస్తామని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మేడ్చల్ జిల్లాను ఒక శిక్షణా కేంద్రంగ ఏర్పాటు చేసుకుని ఇక్కడ నైపుణ్యం కల్గిన కార్యకర్తల చేత శిక్షణ ఇప్పిస్తూ రాష్ట్ర వ్యాప్తంగ రైతులకు స్వాలంభన కల్పించేవిధంగాకార్యక్రమాలను నిర్వహించాలనికొండె సాయిరెడ్డి సూచించారు.



మాట్లాడుతున్న బికెఎస్ జాతీయ అధ్యక్షులు కొండెల సాయిరెడ్డి,పాల్గొన్న నాయకులు, రైతులు

ఈసమావేశంలోశామీర్‌పేట వ్యవసాయదారులు సేవా సహకారసంఘం చైర్మన్‌ఆర్.మధుకర్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఎం. ఐలయ్య యాదవ్, జిల్లాఆర్టీఏ కమిటీ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, బికెఎస్ రాష్ట్ర అధ్యక్షులు జోగినపల్లి రంగారావు, ఉపాధ్యక్షులు పన్యాల వెంకట్‌రెడ్డి, కార్యదర్శి భౌరంపేట్ మల్లారెడ్డి, రాష్ట్రకార్యవర్గసభ్యులుకె. సురేందర్‌రెడ్డి, పి. సుబ్బారెడ్డి, జిల్లాఅధ్యక్షులుకె. రాజేందర్‌రెడ్డి, జిల్లాకార్యదర్శిఎస్. ప్రభాకర్‌రెడి, ఉపాధ్యక్షులువెంకట్‌రెడ్డి కార్యవర్గ సభ్యులు పెద్దనర్సింహ్మారెడ్డి, జిల్లాకార్యవర్గం, వివిధ మండలాల, గ్రామాల కమిటీల బికెఎస్ అధ్యక్షులు, కార్యవర్గం సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## కిషోర్‌బాబుకు ఘనంగా సన్మానం



ఘనంగా సన్మానించిన డిపిఆర్ఓ స్వర్ణలత,సిబ్బందితదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 6, ప్రభాతవార్త:** ఇటీవల పదవివిరమణపొందిన మేడ్చల్ జిల్లా డిపిఆర్ఓ ఆఫీస్ ఫోటోగ్రాఫర్ కిషోర్ బాబునుడిపిఆర్ఓ(ఇన్‌చార్జి)స్వర్ణలత, సిబ్బంది, సమాచారశాఖ ఇంజనీరింగ్ సెక్షన్ అధికారి నాగాంజలి, సిబ్బంది ఘనంగ ఆయనను సన్మానించి అభినందించారు. మేడ్చల్ జిల్లాకలెక్టరేట్‌లోని డిపిఆర్ఓ ఆఫీస్‌లో పదవి విరమణపొందిన ఫోటోగ్రాఫర్ కిషోర్‌బాబును ఆయన సేవలను గుర్తించి వారితో పాటు డిపిఆర్ఓ, సిబ్బంది, ఇంజనీరింగ్ అధికారి, సిబ్బంది వారు, జిల్లాస్టాఫ్‌రిపోర్టర్లు ఘనంగా సన్మానించారు. అయితే ఫోటోగ్రాఫర్ కిషోర్ బాబు రాష్ట్ర స్థాయిలో సమాచార శాఖ నుంచి ఉత్తమ అవార్డును కూడ పొందిన సంగతి తెలిసిందే. రాష్ట్ర స్థాయిలో ఉత్తమఅవార్డును అందుకున్నారనికిషోర్‌బాబుఅందించిన సేవలను పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలోకలెక్టరేట్ ఎఒ రాంమోహన్ పలువురు ఉద్యోగులు, డిపిఆర్ఓ ఆఫీస్ అధికారులు, సిబ్బంది, సమాచారశాఖ ఇంజనీరింగ్ సెక్షన్ అధికారి నాగాంజలి, సిబ్బంది, పలువురు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు పలువురు పాల్గొని సన్మానించి అభినందనలు తెలియజేశారు.

## గురుకుల్, బస్‌టెర్మినల్ సందర్శన

**ఘట్‌కేసర్, మార్చి 6, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ పట్టణంలోని గురుకుల్ విద్యాసంస్థ, బస్‌టెర్మినల్‌లను గురువారం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయాల ప్రాంతీయ సమన్వయకర్త వెంకటేశ్వర్‌రెడ్డి సందర్శించారు. ఘట్‌కేసర్‌లోని గురుకుల్ విద్యాలయాన్ని అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని, జిల్లాపరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలను గురుకుల్‌కు తరలించి బస్‌టెర్మినల్‌ను మరింత విస్తరించి అభివృద్ధి చేయాలని మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి, మంత్రులు, జిల్లాకలెక్టర్‌కు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు వినతిపత్రాలు అందజేయగా గురుకుల్ పూర్వవిద్యార్థులు వారికి ఉత్తరాలు వేశారు. దీంతో ప్రభుత్వం స్పందించి ఈవిషయాన్ని పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. మేడ్చల్ జిల్లాకలెక్టర్ గౌతమ్ పొట్రుఆదేశాలమేరకుగురుకులాలరీజినల్ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి బస్‌టెర్మినల్, జడ్పీహైస్కూల్‌ను సందర్శించిన అనంతరంగురుకుల్ విద్యాసంస్థను పరిశీలించి వివరాలు సేకరించారు.

ఈసందర్భంగా మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్ గురుకుల్ చరిత్ర, భూములు, బన్సీలాల్ వ్యాస్ సేవలు, ఆర్యసమాజ్, దేవాదాయశాఖ అధికారుల పనితీరును ఆయనకు తెలియజేశారు. గురుకుల్‌కు 627 ఏకరాలు భూములు ఉండేవని నాందేడ్, మాదాపూర్‌లో కోట్లాది రుపాయల విలువైన భూములు అన్యాక్రాంతం అయ్యాయని, ఘట్‌కేసర్ గురుకుల్ గోడ వద్ద కూడా కబ్జా చేశారని తెలిపారు. గురుకుల్‌లో టీచర్లకు జీతాలు ప్రభుత్వమే ఇస్తుందని, తరగతి గదుల నిర్మాణం కోసం సర్కార్ నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. గురుకుల్ మాత్రం దేవాదాయశాఖ ఆధీనంలో ఉందని ప్రభుత్వం విద్యాశాఖలోకి తీసుకొని గురుకుల్‌ను అభివృద్ధి చేయాలని ఆయన కోరారు. మండల మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్బాస్‌అలీ, మాజీ వార్డుసభ్యులు కొత్తకొండ వెంకటేశ్‌లు ఉన్నారు.

## విద్యార్థులు జాగ్రతలు తీసుకోవాలి ఎమ్మెల్యే యాదయ్య



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

**నవాబుపేట మార్చి 6, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో కొనసాగుతున్న కస్తూర్బా ఆశ్రమ పాఠశాలను చెవేళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య గురువారం సందర్శించారు. ఇటీవల కొందరు విద్యార్థులకు ఎలుకలు కరిచిన విషయం విధితమే ఈనేపథ్యంలోనే ఆయన విద్యార్థులను పరామర్శించారు. ఎలుకల సమస్యను వారినే అడిగి తెలుసుకున్నారు. బాధిత విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలో కలియతిరిగి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందు రాకుండా సిబ్బంది ఎప్పటుకప్పుడు తగిన జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉండేవిధంగా ఎప్పగికప్పుడు తగిన జాగ్రతలు తీసుకోవాలని చెప్పారు. ప్రభుత్వ పరంగా ఏలాంటి అవసరతలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఆయన అధికారులకు సూచించారు. చెనె ప్రకారం భోజనం అంధించాలని లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్, ఏఎంసీ చర్మన్లు పోలీసు రాంరెడ్డి, గీతాసింగ్, మాజీ చర్మన్ ప్రశాంత్‌గౌడ్, దురెక్టర్లు ఖదీర్, నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు కందాడ నాగిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, మల్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, యాదవరెడ్డి, బుచ్చన్న, సిద్దారెడ్డి, పాఠశాల ప్రత్యేక అధికారి శ్రీలత, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## శంకుస్థాపనలుచేసి చేతులు దులుపుకోవడం సరికాదు
### బిజెపి నేత శ్రీరాములు అందెల

**మహేశ్వరం, మార్చి6, ప్రభాతవార్త:** ప్రజల పక్షాన పోరాడాల్సిన బాధ్యత సబితా ఇంద్రారెడ్డికి లేదా అని శ్రీరాములు అందెలమహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని జెన్నాయిగూడ గ్రామంలో మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి రావిర్యాల గ్రామానికి సంబంధించిన రెడ్డి, పద్మశాలి, నాయీ బ్రాహ్మణ, యాదవ, గంగ పుత్రులు తదితర కులాలకు ఒకే ప్రదేశంలో భవనాల నిర్మాణాలకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి అదే భూమిలో భవన నిర్మాణాల కొరకు శంకుస్థాపన చేసి అన్ని కుల సంఘాలను నమ్మించి వారి ఓట్లతో ఎన్నికల్లో గెలుపొందారు. తీరా ఇప్పుడు చూస్తే అదే భూమిలో ఈరోజు లెన్స్ కార్ట్ పరిశ్రమ నిర్మాణం కొరకు మంత్రి శ్రీధర్ బాబు భూమి పూజ చేయడం ఏంటని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారిని ప్రశ్నించారు. సబితా ఇంద్రారెడ్డి అవగాహన లోపం వల్ల నియోజకవర్గంలోని అన్ని కుల సంఘాలు తన హామీలను నమ్మి మోసపోయారని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు అన్ని కుల సంఘాల పక్షాన పోరాడాల్సిన బాధ్యత సబితా ఇంద్రారెడ్డి లేదా అని ప్రశ్నించారు. మహేశ్వరం నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలలో సబితా ఇంద్రారెడ్డి అన్ని కుల సంఘాలను నమ్మించి మోసం చేశారని మండిపడ్డారు. సబితా ఇంద్రారెడ్డి మంత్రిగా ఉన్న సమయంలోనే అన్ని కుల సంఘాలకు స్థలాలు కేటాయిస్తూ పట్టాలు ఇచ్చినట్లయితే ఇవాళ ఈ పరిస్థితి వచ్చేది కాదని అన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ భూముల సర్వేలు చేసి వాటి లెక్క ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. .

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి : ఎస్ఐ

**పూడూరు, మార్చి 6, ప్రభాతవార్త :** ఈనెల 8వతేదీన పరిగి కోర్టులో జరిగే లోక్ అదాలత్‌ను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని చెన్‌గోముల్ ఎస్ఐ మధుసూధన్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కక్షిదారులు లోక్ అదాలత్‌లో రాజీ కుదుర్చుకుంటే ఇరువర్గాలు విజయం సాధించినట్లేనని వివరించారు. పరిగి కోర్టు పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పలు ఘర్షణల్లో కేసులు నమోదు చేసుకొని ఇంతవరకు పరిష్కారంకానివి లోక్ అదాలత్‌లో రాజీద్వారా పరిష్కరించుకోవచ్చని సూచించారు. స్నేహభావంతో మెలగడానికి ఈ లోక్ అదాలత్ ఎంతగానో ఉపయోగపడుతుందని, దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## అధికారులు స్పందించకుంటే ఆందోళనలు తీవ్రం చేస్తాం

**శంకర్ పల్లి, మార్చి 06, ప్రభాతవార్త:**

గిరిజనుల భూములను ఆక్రమించుకొని వేధింపులకు పాల్పడుతున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు చేపడతామని పలువురు గిరిజనులు హెచ్చరించారు. మండలంలోని కొండకల్ తండావాసులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలో గురువారంతో 55వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా దీక్షలో కూర్చున్న గిరిజనులు మాట్లాడుతూ.. గిరిజనులకు సంబంధించిన 80 ఎకరాల భూమిని బడా వ్యాపారవేత్తలు అక్రమంగా ఆక్రమించుకొని వేధింపులకు పాల్పడుతున్నారన్నారు. ఈ విషయమై ప్రభుత్వం స్పందించి న్యాయం చేసే వరకు పోరాటం ఆగదన్నారు. గత 55రోజులుగా దీక్షలు చేస్తుంటే పాలకులు ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని లేని పక్షంలో ఆందోళనలు మరో రూపంలోకి మారుస్తామని హెచ్చరించారు.

## గంప ప్రవీణ్ హత్య ఎంతో దారుణం

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దిగ్భ్రాంతి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, మార్చి 6:** శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందిన అమెరికాలాంటి దేశాలు పట్టపగలు భారతీయుల దారుణ హత్యలు జరగడం శోచనీయమని, ఇది ఎంతోదిగ్భ్రాంతి కరమైన విషయమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేశంపేట మండల కేంద్రానికి చెందిన తెలుగు విద్యార్థి గంప ప్రవీణ్ ఉన్నత చదువుల కోసం అమెరికా వెళితే అక్కడ దుండగులు ప్రవీణ్‌ను అత్యంత పాశవికంగా గన్‌తో కాల్చి చంపారని ఆందోళన వ్యక్తం చేశారు. జీవితంపై ఎన్నో ఆశలతో ఉన్నత చదువులు చదువుకొని తనకుటుంబాన్ని, గ్రామాన్ని అభివృద్ధి చేసుకునే క్రమంలో యువత ఉన్నత చదువుల కోసం విదేశాలకువెళితే అక్కడ తెలుగు విద్యార్థుల ప్రాణాలకు గ్యారెంటీలేకుండా పోయిందని ఆవేదనచెందారు. ప్రపంచంలోనే అత్యంత పేరగించిన అమెరికాలో విద్యార్థులకు రక్షణ లేక పోవడం ఏమిటని ప్రశ్నించారు. గంప ప్రవీణ్ మృతిపట్లతీవ్రంగా స్పందించారు. వారికుటుంబ సభ్యులకు తనప్రగాఢసానుభూమి తెలియ ఎజేశారు. ప్రభుత్వం తరుపున గంప ప్రవీణ్ మృతదేహాన్ని రప్పించేందుకు అన్నిఏర్పాటు చూసుకుంటున్నామని, భారతరాయబార సంస్థ ద్వారా మాట్లాడడం జరిగిందని తెలిపారు.

# రిజర్వాయర్ ఏర్పాటులో మాజీ ఎమ్మెల్యే పాత్ర నిల్

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ధ్వజం

**షాద్‌నగర్, ప్రభాతవార్త, మార్చి6:** షాద్‌నగర్ నియోజకవర్గం లోని లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాత్ర ఏమిటని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రశ్నించారు. పాలమూరు ఎత్తిపోతల పథకంపై మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడిన తీరు హాస్యాస్పదమనిఎమ్మెల్యే అన్నారు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ మాటాడుతూ..ఎల్లూరు, ఏదుల, వట్టెం, ఉదండాపూర్ వరకు లిఫ్టులు ఏర్పాటు చేసి అక్కడి వరకే చివరదని చేతులెత్తేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష్మీదేవిపల్లికి ఒక్కరూపాయి, తట్టెడు మట్టి కూడా వేయలేదని విమర్శించారు. పదేళ్లు ఈ నియోజకవర్గ ఎమ్మెల్యేగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అప్పుడు ఏం చేశారని ప్రశ్నించారు. పదేళ్లు అధికారం అనుభవించిన సమయంలో కుర్చీ వేసుకొని కడతానని చెప్పిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆనాడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ కృష్ణా నీటిని ఆంధ్రకు తరలించుకుపోతే ఆయనతోఆలింగనం చేసుకొని, రోజు ఇంటికి వెళ్లి పులుసు తిని రాయలసీమ రతనాల సీమ చేస్తానని ప్రగల్భాలు పలికిన వారని అన్నారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను ఆగం చేసింది ముమ్మాటికీ ఈ జిల్లా మంత్రిగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అని విరుచుకుపడ్డారు. పాలమూరు ఎత్తిపోతల అంశం, అదేవిధంగా లక్ష్మీదేవిపల్లి విషయంలో మాట్లాడడానికి వారికి సిగ్గుండాలని నిలదీశారు. పైగా గత ఎన్నికల సమయంలో లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మించకపోతే పోటీ చేయనని, ఓట్లు అడగనని సిగ్గు లేకుండా చెప్పిన ఆనాటి పార్లమెంటు సభ్యుడు మన్నె శ్రీనివాస్ రెడ్డి, అప్పటి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఈసారి ఎన్నికల్లోచిత్తుగా ఓడిపోయారని గుర్తు చేశారు. అధికారంకోల్పోయిన అక్కసుతో ప్రభుత్వంపై లేనిపోని విమర్శలు చేస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ వాస్తవాలు గ్రహించాలని తెలిపారు. వారుమాట్లాడు తుంటే దయ్యాలు వేదాలువల్లించినట్లు ఉందని, ఉత్తర కుమారులవలె ప్రగల్భాలు పలుకుతున్నారని ఎమ్మెల్యే శంకర్ అన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

## తాగునీటి సమస్యపై అప్రమత్తంగా ఉండాలి

### -ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, మార్చి 6, ప్రభాతవార్త:** రానున్న వేవవి కాలాన్ని దృష్టి లో పెట్టుకుని అధికారులు తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడి ఆదేశించారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నీటి ఎద్దడి ఏర్పడకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈఎన్సీ ని కోరినట్లు గుర్తుచేశారు. అధికారులు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను సందర్శించి సమస్యలు తెలుసుకుంటారన్నారు. మిషన్ భగీరథ ద్వారా నిరంతరం నీటి సరఫరా ఉండటానికి అంతరాయం లేకుండా విద్యుత్‌ను సరఫరా చేయడం కోసం పనులు చేయిస్తున్నామన్నారు. బోరంచ వద్ద ఉన్న విద్యుత్ మోటార్లకు మరమ్మతులు చేయించామని పేర్కొన్నారు.

**ఆలయ శిఖర ప్రతిష్టాపనలో ఎమ్మెల్యే దంపతులు...**

**నారాయణఖేడ్, మార్చి 6, ప్రభాతవార్త:** పట్టణ శివారులోని వెంకటాపూర్ గ్రామ గేటు వద్ద కొత్తగా నిర్మించిన శ్రీమార్కండేశ్వర ఆలయం శిఖర, ధ్వజారోహణ ప్రతిష్టాపనలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి దంపతులు గురువారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే దంపతులను అర్చకులు, పద్మశాలి సంఘం బాధ్యులు ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం బాధ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపిపిఎస్‌లో ఘనంగా స్వయం పరిపాలన



ఎంపిపిఎస్ స్వపరిపాలన దినోత్సవం జరుపుకుంటున్న విద్యార్థులు

**చౌటకూరు, మార్చి 6, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఎంపిపిఎస్ పాఠశాలలో గురువారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుల్లా వేషధారణతో పాఠశాలకు చేరుకుని తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ప్రధానోపాధ్యాయులుగా రాంచరన్, ఎంఈఓగా విజయ్‌కుమార్, డిఈఓగా సతీష్ కుమార్, క్లాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా ఈశ్వరిప్రియ విధులు నిర్వహించి విద్యాబోధన చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుభాష్ బాబు, ఎంఈఓ బాలయ్య, ఉపాధ్యాయులు వినోద, శ్రీదర్, శేఖర్, శశికుమారి, నిఖితలు పాల్గొని ఉపాధ్యాయులైన విద్యార్థులను అభినందించారు.

## ఘనంగా శ్రీరాచన్న స్వామి జాతర ఉత్సవాలు

### పూజలు చేసిన ఎంపి, మాజీ మంత్రి



రాచణ్ణస్వామి జాతర ఉత్సవాల్లో పాల్గొన్న ఎంపి, మాజీ మంత్రి

**జహీరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** కోహీర్ మండలం బడంపేట గ్రామంలోని శ్రీరాచణ్ణస్వావమి ఆలయంలో జాతర ఉత్సవాలు నేత్ర పర్వంగా కొనసాగుతున్నాయి. గురువారం ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్ పాల్గొని అర్చకులు వేదమంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న సురేష్‌కుమార్ శెట్కార్, చంద్రశేఖర్‌లను అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతంపలికారు. ఆలయాభివృద్ధికి కృషి చేస్తామని ఎంపి, మాజీ మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో కోహీర్, ఝరాసంగం, న్యాల్‌కల్, మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామలింగారెడ్డి, హనుమంతరావు పాటిల్, బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, మహ్మద్ మక్సుద్, జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు కండెం నర్సింలు, నాయకులు శుక్లవర్ధన్ రెడ్డి, శాఖీర్‌అలీ, ఐన్టియుసిఎఫ్ జిల్లా అధ్యక్షులు రాజ్‌కుమార్, నాయకులు దయానంద్‌పాటిల్, ప్రభాకర్, శ్రీపాల్, గోపాల్,అరుణ్‌కుమార్, సుధీర్ పాల్గొన్నారు.

## బిజెపి విజయోత్సవ ర్యాలీ



ఎమ్మెల్సీ విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

**జహీరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** పట్టభద్రుల ఎమ్మెల్సీగా బిజెపి అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి విజయం సాధించడంతో గురువారం పట్టణ అధ్యక్షుడు రమేష్‌రెడ్డి బసంత్‌పూర్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో నాయకులు నౌబాద్ జగన్, కన్వీనర్ శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌గుప్తా, బక్కయ్య గుప్తా, సుధీర్ బండారి, అరుణ్, సంతోష్, వెంకట్, జీవన్‌జైన్, దుర్గేష్, ప్రశాంత్, కృష్ణకాంత్, చందు, జ్యోతి పండల్, బోడ రాజు, నరేష్, శేఖర్, విక్కి తదితరులు పాల్గొని స్వీట్లు పంచుకుని నోటీని తీపి చేసుకున్నారు. అంజిరెడ్డికి ఓట్లతో మద్దతు పలికిన పట్టభద్రులకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపి విజయం పట్ల హర్షం

**చిన్నశంకరంపేట, మార్చి 6,ప్రభాతవార్త:** ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్, టీచర్స్,పట్టబద్రుల ఎమ్మెల్సీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకోవడంతో మండల బిజెపి నాయకులు సంబరాలను జరుపుకున్నారు. గురువారం చిన్నశంకరంపేటలోని చౌరస్తా వద్ద బిజెపి మండలాధ్యక్షుడు పోగుల రాజు ఆధ్వర్యంలో బాణసంచా కాలుస్తూ, స్వీట్లు పంచుకుంటూ సంబరాలను జరుపుకున్నారు. బిజెపి విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు అశోక్, శంకర్, సురేష్‌గౌడ్, దశరథం,నరేందర్‌రెడ్డి, మధు,శ్రీనివాస్,నవీన్‌యాదవ్, స్వామి,శంకర్, నర్సింలు, వెంకన్న, ఎల్లం, మహేష్, సక్రునాయక్, సత్యనారాయణ పాల్గొన్నారు.



చిన్నశంకరంపేటలో సంబరాలను జరుపుకుంటున్న బిజెపి నాయకులు

# వేడిని తగ్గించడానికి చెట్లు నాటడమే పరిష్కారం

### ఐఐటీ ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం



మాట్లాడుతున్న ఐఐటీ ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం

**పటాన్‌చెరు, మార్చి 6, ప్రభాతవార్త:** ప్రపంచ ఉష్ణోగ్రత 2050 నాటికి 1.5 డిగ్రీల సెల్సియస్, 2100 నాటికి 24 డిగ్రీల సెల్సియస్లు పెరుగుతాయనే అంచనా ఉందని, ఈ అసాధారణ వేడిమిని తగ్గించడానికి ప్రతి ఒక్కరూ తమకు వీలయినంతగా చెట్లు నాటడం ఒక్కటే పరిష్కారమని ఐఐటీ హైదరాబాద్ లోని రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం చల్లపల్లి సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని రసాయన శాస్త్ర విభాగం ˇశక్తి, ఆరోగ్య సంరక్షణలో కొత్త సరిహద్దుల్లు అనే అంశంపై నిర్వహించిన ఒకరోజు సింపోజియంలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొన్నారు. స్కాలర్ సైంటిఫిక్ సహసౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం శక్తి, ఔషధ రంగాలలోని ప్రముఖులను ఆహ్వానించి, ఈ కీలకరంగాల్లో తాజా పురోగతులు, సవాళ్లపై లోతైన అవగాహనతో కూడిన చర్చలకు వేదికగా నిలిచింది. స్థిరమైన ఇంధన వనరుల అత్యవసర అవసరాన్ని ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం నొక్కి చెబుతూ, గ్రీన్ హైడ్రోజన్ సామర్థ్యాన్ని, పెరుగుతున్న ప్రపంచ ఉష్ణోగ్రతల ముఖ్యమైన సమస్యను ప్రముఖంగా ప్రస్తావించారు. సాంప్రదాయ ఇంధనాలతో హైడ్రోజన్‌ను అనుసంధానించడం సాధ్యాసాధ్యాల గురించి ప్రొఫెసర్ చల్లపల్లి క్లిష్టమైన ప్రశ్నలను లేవనెత్తారు. శిలాజ ఇంధనాలపై ఆధారపడతాన్ని తగ్గించడానికి సహజ వాయువు, ఇథనాల్‌తో హైడ్రోజన్‌ను కలపడం తక్షణ అన్వేషణకు ఆయన మద్దతు ఇచ్చారు. డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ ఏపీఐపరిశోధనఅభివృద్ధి రసాయన శాస్త్ర అధిపతి, ఉపాధ్యక్షుడు డాక్టర్ రాకేశ్వర్ బండిచర్ ఈ సందర్భంగా ˇఫార్మా ఆవిష్కరణల్లపై కీలకోపన్యాసం చేస్తూ, ఔషధ రంగంలో ఆవిష్కరణల పరివర్తన పాత్రను వివరించారు. ఆరోగ్య సంరక్షణ ఖర్చులను తగ్గించడం, అందుబాటును విస్తరించడం లక్ష్యంగా జెనరిక్ ఔషధాల వాడకం పెరగాలన్నారు. ప్రపంచ ఆరోగ్య పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతోందని, మనదేశం అందులో కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. ప్రస్తుత పరిమాణం ప్రకారం మనది మూడవ అతిపెద్ద ఔషధ మార్కెట్ అన్నారు. ప్రపంచంలోని ప్రతి ఐదవ జెనరిక్ ఔషధం భారతదేశంలో తయారైందేనని, అభివృద్ధి చెందుతున్న దేశాలలో అవసరమైన ఔషధాల లభ్యతకు మనదేశం గణనీయంగా దోహపడుతోందని డాక్టర్ రాకేశ్వర్ తెలిపారు. కృత్రిమ మేధస్సు (ఏఐ), ఔషధ ఆవిష్కరణ గురించి డాక్టర్ రాకేశ్వర్ మాట్లాడుతూ, ప్రాణాలను రక్షించే ఔషధాల అభివృద్ధిని వేగవంతం చేయడంలో జనరేటివ్ ఏఐ విప్లవాత్మక ప్రభావాన్ని ఆయన గుర్తించారు. ఏఐకనుగొన్న అణువుల కోసం ఒకటో దశ క్లినికల్ ట్రయల్స్ ప్రారంభించడం వంటి ఇటీవలి విజయాలను డాక్టర్ రాకేశ్వర్ ఉదహరించారు. రాబోయే విస్తారమైన ఉద్యోగ అవకాశాలను నొక్కి చెబుతూ, ఆవిష్కరణలకు శక్తివంతమైన సాధనంగా ఏఐని స్వీకరించాలని వర్ధమాన శాస్త్రవేత్తలు ఆయన సూచించారు. తొలుత, సైన్స్ డీన్ ప్రొఫెసర్ కొల్లూరు శ్రీకృష్ణ అతిథులను స్వాగతించగా, పర్యావరణ శాస్ర అధ్యాపకురాలు డాక్టర్ ఉమాదేవి ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఇంధనం, ఆరోగ్య సంరక్షణలో ప్రపంచ సవాళ్లను పరిష్కరించడంలో సాంకేతికత యొక్క సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడానికి పరిశోధకులు, పరిశ్రమ నిపుణులు చర్య తీసుకోవాలని సూచిస్తూ సింపోజియం ముగిసింది.



ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటున్న బిజెపి నాయకులు

## తెలంగాణలో ప్రత్యామ్నాయ శక్తిగా బిజెపి

**పెద్దశంకరంపేట, మార్చి 6 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా భారతీయ జనతా పార్టీ ఎదుగుతుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ స్థానాలను గెలుచుకుంటామని పెద్ద శంకరంపేట మండల బీజేపీ అధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు. కరీంనగర్-నిజామాబాద్-మెదక్-ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా అంజిరెడ్డి గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తం చేయడంతో పాటు, బస్టాండ్ ప్రధాన రహదారిపై బీజేపీ నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి మిఠాయిలు తినిపించుకున్నారు. అనంతరం బీజేపీ కార్యాలయంలో కోణం విఠల్ మాట్లాడుతూ కరీంనగర్-నిజామాబాద్-మెదక్-ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలలో రెండు ఎమ్మెల్సీ స్థానాలను భారతీయ జనతా పార్టీ గెలుచుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీల గెలుపునకు కృషిచేసిన ఉపాధ్యాయులకు, పట్టభద్రులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు శ్రావణ్ కుమార్, మంగళ కృష్ణ, బీజేవైఎం అధ్యక్షులు బుగ్గుడాల కృష్ణ, మండల నాయకులు ఎర్ర శ్రీహరి, రాజు పటేల్, సురేష్, సుకుమార్ భూషణం, సాయి, ఆయా గ్రామాల బీజేపీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విజయోత్సవంలో బిజెపి శ్రేణులు



విజయోత్సవ సంబరాలు జరుపుకుంటున్న బిజెపి శ్రేణులు

**పటాన్‌చెరు, మార్చి 6,ప్రభాతవార్త:** ఉమ్మడి మెదక్, కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్‌లో డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి ఎమ్మెల్సీగా విజయం సాధించడంతో బిజెపి పటాన్‌చెరు డివిజన్ అధ్యక్షులు నడిపి ఆనంద్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి విజయంతో ఆనంద్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. అంజిరెడ్డి విజయానికి కృషిచేసిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బొల్లారంలో...**



సంబరాలను జరుపుకుంటున్న బిజెపి నాయకులు,కార్యకర్తలు

**పటాన్‌చెరు, మార్చి 6,ప్రభాతవార్త:** ఎమ్మెల్సీగా డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి విజయం సాధించడంతో బొల్లారంలో బీజేపీ శ్రేణులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. తెలంగాణ శాసనమండలి ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి విజయం సాధించడం పట్ల కార్యకర్తలు, నాయకులు సంబరాలు జరుపుకున్నారు. బీజేపీ పార్టీ బొల్లారం పట్టణ శాఖ అధ్యక్షుడు కెజిఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ కార్యాలయం వద్ద విజయోత్సవ ర్యాలీ నిర్వహించి, కార్యకర్తలు బాణాసంచా పేల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు. మిఠాయిలను పంచుకొని, ఒకరినొకరు అభినందించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి టీ.మేఘన రెడ్డి, సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి డి.స్రవంతి రెడ్డి, బీజేపీ బొల్లారం మాజీ ఉపాధ్యక్షులు వి.శ్రీకాంత్ చారి, దిలీప్ కుమార్, ప్రధాన కార్యదర్శులు అఖిల్, రవీందర్ రెడ్డి, మాజీ మహిళా మోర్చా అధ్యక్షురాలు పి.సరిత రెడ్డి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## తండాకు బోర్డు ఏర్పాటు

**నర్సాపూర్ రూరల్, మార్చి 6,ప్రభాతవార్త:** నర్సాపూర్ మండల పరిధి రెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో బద్రు తండా వాసులు చాల రోజుల నుండి తండాను గుర్తించడానికి బ్బందులు పడుతున్న విషయం రెడ్డిపల్లి మాజీ ఉప సర్పంచి అశోక్ గౌడ్ దృష్టికి తండా వాసులు తీసుకెళ్లారు. వెంటనే స్పందిచిన అశోక్‌గౌడ్ బద్రు తండా పేరిట బోర్డు రాయించి తండా శివారులో ఏర్పాటు చేయించారు. బోర్డు వ్రాయించి ఇచ్చిన అశోక్‌గౌడ్‌కు తండా వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ నాయక్, నిఖిల్ రమేష్ నాయక్ సుధాకర్ తదితరులు పాల్గొనడం జరిగింది.




తండాకు బోర్డు ఏర్పాటు చేసిన దృశ్యం

## ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**వట్‌పల్లి, జనవరి 4, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పోతులబోగుడ మోడల్ స్కూల్లో 2025 - 2026 విద్యా సంవత్సరానికి ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థులు అడ్మిషన్ కోరకు దరాఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ యం. దీన పేర్కొన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో 100 సీట్లు ఉన్నాయని తెలిపారు. ప్రవేశాలకు దరఖాస్తు ఈ నెల 10-03- 2025 వరకు అవకాశం ఉందని త్వరగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ఫీజు వివరాలు ఎస్‌సి, ఎస్‌టి, బిసి, పిఎచ్.సి అభ్యర్థులకు 125 రూ.లు, ఒసి అభ్యర్థులకు 200 రూ.లు చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖస్తు చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులులకు కావలసిన పత్రాలు ఆధార్ కార్డు, ఒక పోటో, 5వ తరగతి బోనఫైడ్ కావలని తెలిపారు. 13- 04- 2025 నాడు ప్రవేశ పరిక్ష ఉంటుందని అన్నారు.

## రెడీమేడ్ ఫ్యాషన్‌తో కుదేలవుతున్న టైలర్లు

**కొల్చారం, మార్చి 6 ప్రభాతవార్త:** ప్రస్తుత కాలంలో ఎన్నో సంవత్సరాల నుండి టైలరింగ్ వృత్తిని నిర్వహిస్తున్న వారు జీవనోపాధి సరిగా లేక ఇబ్బందులకు గురవుతున్న సందర్భాలు ఎదురయ్యాయి. ప్రస్తుత కాలంలో రెడీమేడ్ ఫ్యాషన్ రంగంతో పదేళ్లుగా టైలరింగ్ వృత్తి కుదేలైంది. ఒకప్పుడు ప్రతి గ్రామంలో కుట్టు మిషన్లు చప్పుడు వినిపించేది. ఆన్‌లైన్ షాపింగ్ వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందడంతో టైలరింగ్ వృత్తికి ఉపాధి కోత పడుతూ వస్తుంది. ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేయడం, అవి నచ్చకపోతే వాటిని మార్చి మరో జతను ఎంపిక చేసుకునే వెసులుబాటు ఉండడంతో చాలామంది యువత ఆన్లైన్ షాపింగ్‌పై ఆసక్తి చూపుతున్నారు. ఒకప్పుడు దుస్తుల రంగం నాణ్యత చూసి నాలుగేళ్ల మన్నే వాటిని, అదీ పెద్దలు దగ్గర ఉండి పిల్లలకు కొనిచ్చేవారు. కానీ నేడు పిల్లలే ఆన్‌లైన్ షాపింగ్‌తో నచ్చిన రంగులో దుస్తులు కొనడంతో దుస్తులు కుట్టించుకునే వారి సంఖ్య పడిపోతూ వసోందని ప్రస్తుతం టైలరింగ్ వృత్తిని నిర్వహిస్తున్న కొల్చారం మండల పోతంశెట్టిపల్లి చౌరస్తా టైలర్ షాప్ సుధాకర్, మధులతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలోని టైలరింగ్ వృత్తిని నిర్వహిస్తున్న వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా వృత్తి నైపుణ్యాన్ని ప్రభుత్వాలు గుర్తించి మా ఉపాధి మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి భూమి పూజ



ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

**కొల్చారం, మార్చి 6 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రంగంపేట గ్రామ పరిధిలోని సదాశివ నగర్‌లో గ్రామ ప్రజలు, గౌడ సంఘం సహకారంతో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి గురువారం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. పురోహితులు నాగరాజు పంతులు శర్మ మంత్రోచ్చరణల మధ్య నవగ్రహ పూజ, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం : ఎస్ఐ

**చిన్నశంకరంపేట, మార్చి 6,ప్రభాతవార్త:** చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం అని చిన్నశంకరంపేట ఎస్ఐ నారాయణగౌడ్ అన్నారు. గురువారం నాడు పట్టణ కేంద్రంలోని మండల సముదాయాల ముందు బస్టాండ్ వద్ద డాక్టర్ శ్రీధర్, చంద్రశేఖర్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ఎస్ఐ నారాయణగౌడ్ ప్రారంభించారు. ప్రజల దాహార్తిని తీర్చేల చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీమన్, నరేష్ గౌడ్, లింగం, స్వామి తదితరులున్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

**మనూర్, మార్చి 6,ప్రభాతవార్త:** మండల పరిధిలోని అతామ్యాల్ గ్రామానికి రాజు సోదరుడి వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యేతో పాటు కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు నగేష్ కురుమ, తాలుకా అధ్యక్షులు ప్రభాకర్ కురుమ, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు విఠల్‌రావు పాటిల్, మాజీ జడ్పీటిసి సభ్యులు లక్ష్మీబాయి రవీందర్ నాయక్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు నగేష్‌సేట్, మండల అధ్యక్షులు నరసింహులు యాదవ్, టిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు అంజగౌడ్, కురుమ సంఘం తాలుకా ఉపాధ్యక్షులు మల్గొండ, నాయకులు సంతోష్, మల్లేష్ పాల్గొన్నారు.

## గుమ్మడిదల మండలంలో బిజెపి విజయోత్సవాలు

**గుమ్మడిదల, మార్చి 6 ప్రభాతవార్త:** మెదక్-అదిలాబాద్-నిజాంబాద్-కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి డాక్టర్ సి. అంజిరెడ్డి విజయం సాధించిన సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గంలో అడుగు పెడుతున్న సందర్భంగా గుమ్మడిదల మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు కావలి ఐలేష్ ఆధ్వర్యంలో మండల శాఖ తరపున మండల కేంద్రంలో పార్టీ జెండాను ఆవిష్కరించి, మిఠాయిలు పంచుకొని టపాకాయలతో విజయోత్సవ ర్యాలీ ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా సీనియర్ నాయకులు, మండల సీనియర్ నాయకులు, మాజీ అధ్యక్షులు, మాజీ ప్రధాన కార్యదర్శులు, బూత్ అధ్యక్షులు, మండలంలోని వివిధ మోర్చాల అధ్యక్షులు, కార్యకర్తలు, ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి, చింతల యాదగిరి, వెంకట్రామిరెడ్డి, గడ్డం యాదిరెడ్డి, ముత్యాలు గౌడ్, తాళ్ల నర్సింలు, సోమల సత్యనారాయణ, కె. వీరారెడ్డి, సంజీవ, తుల్జాపూర్ రాజు, కృష్ణ ముద్రాజ్, రాజశేఖర్ రెడ్డి, బాలరాజు, దావీద్ పాల్గొన్నారు.



సంబరాలు చేసుకుంటున్న బీజేపీ నాయకులు



మార్కండేశ్వర విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న భూపాల్‌రెడ్డి

## విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, మార్చి 6, ప్రభాతవార్త:** పట్టణపరిధిలోని వెంకటాపూర్ చౌరస్తాలో కొత్తగా నిర్మించిన శ్రీభక్తమార్కండేశ్వర ఆలయంలో గురువారం నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యేను ఆలయ అర్చకులు, పద్మశాలి సంభం బాధ్యులు ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సభ్యులు లక్ష్మీబాయి రవీందర్‌నాయక్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పరమేష్, పార్టీ పట్టణ అధ్యక్షులు నగేష్ సేట్, మాజీ సర్పంచ్‌లు వెంకటేశం, దత్తు, రాజు నాయక్, టిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు అంజగౌడ్, కురుమ సంఘం తాలుకా ఉపాధ్యక్షులు మల్గొండ, మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ గోపాల్, నాయకులు వీరేశం సేట్, గౌరీ ప్రసాద్, చింటూ నరేష్, ప్రశాంత్ సాగర్, మచ్చేందర్, పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు. .

**విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న మల్‌శెట్టి...**

**నారాయణఖేడ్, మార్చి 6, ప్రభాతవార్త:** పట్టణ శివారులోని వెంకటాపూర్ చౌరస్తాలో కొత్తగా నిర్మించిన శ్రీభక్తమార్కండేయ ఆలయంలో కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్టాపనలో రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం దారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాబపు మల్‌శెట్టి పాల్గొని అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న బాపుమల్‌శెట్టికి ఆలయ కమిటి బాధ్యులు ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో వెలుగు పాత్రికేయులు శ్రీనివాస్, సంగన్న, జనార్ధన్, శ్రీనివాస్, శంకర్ నాయక్, మాణిక్యం ముదిరాజ్, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మన్సూర్‌పూర్‌లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



మన్సూరపూర్‌లో స్వయంపాలన జరుపుకుంటున్న విద్యార్థులు

**నారాయణఖేడ్, మార్చి 6, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మన్సూర్‌పూర్ పాఠశాలలో గురువారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కలెక్టర్‌గా హర్షిత, డీఈఓగా బి.నాగరాజు, ఎంఈఓగా నికిత, ప్రధానోపాధ్యాయులుగా అన్వేష్, ఉపాధ్యాయులుగా ఏ రీతిక, సాక్షి, రితికలు బాధ్యతలు నిర్వహించి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ప్రతిభచాటిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు సిహెచ్ విఠల్, ఉపాధ్యాయులు లక్ష్మి అభినందించారు.

**సిర్గాపూర్ పాఠశాలలో...**



సిర్గాపూర్ పాఠశాలలో స్వపరిపాలన జరుపుకుంటున్న విద్యార్థులు

**సిర్గాపూర్, మార్చి 6, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. డిఈఓగా అర్జున్, ప్రధానోపాధ్యాయులుగా ఎం భవాని, కలెక్టర్‌గా వరుణ్, ఎంఈఓగా ఫయాజ్, ఉపాధ్యాయులుగా పలువురు విద్యార్థులు బాధ్యతలు స్వీకరించి తమ తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకన్న, మల్లయ్య, అనిల్, భవాని, రజిత తదితరులు పాల్గొన్నారు.

## రాచన్నస్వామి ఆలయంలో చైర్మన్ పూజలు



రాచన్నస్వామిని దర్శించుకుంటున్న సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి

**జహీరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** కోహీర్ మండలంలోని బడంపేటలో శ్రీరాచన్నస్వామి జాతర మహోత్సవాల్లో రాష్ట్ర సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న గిరిధర్‌రెడ్డిని ఆలయ కమిటి బాధ్యులు ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు పంపిణి చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ, జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి నర్సింహారెడ్డి, ఆలయ ఉత్సవ కమిటి అధ్యక్షులు దయానంద్ పాటిల్, మాజీ ఎంపిపి వైస్ ప్రెసిడెంట్, మాజీ ఎంపిటిసి సభ్యులు, మాజీ సర్పంచ్‌లు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భయాన్ని అధిగమిద్దాం..లక్ష్యాన్ని చేరుకుందాం

### -విద్యార్థులతో ఇంపాక్ట్ ఫౌండేషన్ వక్త లింగరాజు

**పాపన్నపేట, మార్చి 6, ప్రభాతవార్త:** పరీక్షల భయాన్ని అదిగమించితే లక్ష్యాలను సునాయాసంగా చేరుకోవచ్చని ఇంపాక్ట్ ఫౌండేషన్ వక్త లింగరాజు అన్నారు. గురువారం మండల పరిధిలోని పొడ్చేన్‌పల్లి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణాత్మక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోల్ సెట్టింగ్ మైండ్ సెట్, ఆపర్చ్యునిటీస్, ఎగ్జామ్ ఫోబియాపై పలు సూచనలు చేశారు. పరీక్షలపై ఉన్న భయాన్ని ఎలా అధిగమించాలనే అంశాలపై పలు మార్గదర్శనాలు చేశారు. కార్యక్రమంలో గ్రామస్థులు భూపాల్‌రెడ్డి, మోహన్‌రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్‌చెరు, మార్చి 6, ప్రభాతవార్త:** ఆపత్కాల సమయంలో పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. పటాన్ చెరు డివిజన్ కి చెందిన వికాస్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం కోసం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన 80 వేల రూపాయల విలువైన ఎల్‌ఓసీని వికాస్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జీఎంఆర్ అందజేశారు.